## ప్రభుత్వ డిగ్రీ కళాశాల : చేబ్రోలు

NAAC WITH B GRADE

(ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల)

చేబ్రోలు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఇండియా.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల : కోవూరు

స్టవ్ బీడి కాలనీ, పెద్దపడుగుపాడు, కోవూరు టౌన్,

నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా.



# భావవీణ ప్రత్యేక సంచిక


Journal of Literary, Culture & Language Studies

Vol. 19 - Issue. 03 - Spl. Edition - March 2022 - ISSN No. : 2456-4702


# తెలుగు సాహిత్యం - మహిళ

## అంతర్జాల జాతీయ సదస్సు

3 - 4 మార్చి 2022



నిర్వహణ:

## తెలుగు విభాగం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేబ్రోలు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కోవూరు, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

# తెలుగు సాహిత్యం - మహిళ

## అంతర్జాల జాతీయ సదస్సు ప్రత్యేక సంచిక


**భావవీణ** ప్రత్యేక సంచిక

**ISSN No. : 2456-4702**

**RNI No. APTEL/2003/12253**
**UGC CARE - Journal - Arts & Humanities**

| | | |
|---|---|---|
| ప్రథమ ముద్రణ | : | **మార్చి 2022** |
| ప్రతులు | : | **500** |
| కాపీలకు | : | **ప్రభుత్వ డిగ్రీ కళాశాల : చేబ్రోలు & శ్రీ వై.కె.ఆర్ & కె. ప్రభుత్వ డిగ్రీ కళాశాల : కోవూరు** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు – సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **హోలీ హౌస్ అపార్ట్‌మెంట్స్, పోస్టల్ కాలనీ, 4వ లైను, గుంటూరు – 522 002.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్, లేమల్లె, అమరావతి మండలం, గుంటూరు జిల్లా.** సెల్ : 9494 660 509. |

| | | |
|---|---|---|
| 61. వాల్మీకి రామాయణంలో మంథర | - ఏ. మృణాళిని | 243 |
| 62. రాయలసీమ కథలు - దళిత స్త్రీ పాత్రల విశ్లేషణ | - యం. భైరవేశ్వర | 246 |
| 63. రాయలసీమ కథలు - స్త్రీ | - యం. శోభారాణి | 249 |
| 64. స్త్రీవాదం - భాష, అభివ్యక్తి రీతులు | - యం. కోటిశ్వరులు | 252 |
| 65. ఆంధ్ర మహాభారతంలో గాంధారి | - కోష్టు గోవిందరావు | 258 |
| 66. అడకత్తెర నవల - అన్నపూర్ణ పాత్ర చిత్రణ | - బి. రాజశేఖర్ | 262 |
| 67. 'ఇంద్రగంటి' వారి 'జీవనరాజకీయం'లో ప్రతిబింబించే స్త్రీవాద దృక్పథం | - దాసరి రమేష్ | 265 |
| 68. భారతీయ సంస్కృతిలో స్త్రీ | - ఎక్కలదేవీ మోహనకృష్ణ భార్గవ | 267 |
| 69. ఆంధ్ర మహాభారతం ద్రౌపది | - కాకర్ల చిన్న ఓబులేసు | 271 |
| 70. సత్య నిరూపణలో మేటి మన శాకుంతల | - బి. సైదారావు | 274 |
| 71. కంబరామాయణం - సీత సుందరకాండ | - చక్రహరి రమణ | 278 |
| 72. పాల్కూరి సోమనాథుని సాహిత్యంలో - స్త్రీ | - బూర్గుల స్వరూప | 281 |
| 73. మొల్ల రామాయణము - పాత్రల చిత్రణ | - డా॥. బి. మల్లికార్జున రాజు | 283 |
| 74. రాయలసీమ కథ - శ్రామిక మహిళ | - తమ్మిశెట్టి వెంకటనారాయణ | 286 |
| 75. విషాద మాధవి పద్యకావ్యం - స్త్రీ వాదం | - తంగి ఓగేశ్వరరావు | 291 |
| 76. ఆంధ్ర మహాభారతం - స్త్రీ పర్వం (గాంధారి పాత్ర చిత్రణ) | - డా॥. గుంటుపల్లి గౌరి | 297 |
| 77. యోగి వేమన శతకంలో వర్ణించబడిన స్త్రీ | - డా॥. రత్నశేఖర్ కట్టెపోగు | 302 |
| 78. రామాయణకాలంలోని మహిళ | - డా॥. దండెబోయిన పార్వతీదేవి | 307 |
| 79. 'వొంతు' కథల సంపుటి - స్త్రీల సమస్యల చిత్రణ | - డా॥. పి. జయచంద్రుడు | 311 |
| 80. భారతంలోని ద్రౌపది భూలోక లక్ష్మి | - యం. భీమయ్య | 315 |
| 81. నేలదిగిన వాన నవల - స్త్రీ పాత్రలు | - డా॥. జి. పార్వతి | 319 |
| 82. పాలగుమ్మి కథల్లో స్త్రీ | - డా॥. నల్లపనేని విజయలక్ష్మి | 323 |
| 83. జ్ఞాన తులసి "కౌసల్య" | - డా॥. శ్రీపాద సీతామహాలక్ష్మి<br>సత్యవతీ పేరమాంబ | 327 |
| 84. ధీరనాయిక రుక్మిణి | - డా॥. జి. వెంకటలక్ష్మి<br>- గంజి శశిధర్ | 331 |
| 85. మట్టి మొగ్గలు కథా సంపుటి - స్త్రీ జీవన చిత్రణ | - డి. విశ్వనాథ్ | 334 |
| 86. పోతన భాగవతంలోని ధీరోదాత్త ప్రజ్ఞా స్త్రీమూర్తుల ... | - కె. మాధవి | 337 |
| 87. "తొలి కథకురాలు - భండారు అచ్చమాంబ" | - పట్రు గాయత్రి | 341 |
| 88. కిన్నెరసాని పాటల్లో స్త్రీ జీవిత చిత్రణ | - డా॥. వై. వి. సిహెచ్. లీలాపద్మజ | 350 |
| 89. అనంత కథానిక భీష్ముడు సింగమనేని కథలు-స్త్రీ అస్తిత్వ స్పృహ | - డా॥. బత్తుల అశోక్ కుమార్ | 353 |

# పోతన భాగవతంలోని ధీరోదాత్త ప్రజ్ఞా స్త్రీమూర్తుల వ్యక్తిత్వములు - విశ్లేషణ

**- కె. మాధవి,** తెలుగు అధ్యాపకురాలు, అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి), కాకినాడ, కడప.

శ్రీమద్రామాయణ భారత భాగవత పురాణేతి హాసములు భారతదేశం మానవాళికి అందించిన అపూర్వ నిధులు. భూమి మీద మానవులు ఉన్నంత కాలం జీవన గమనానికి కరదీపికలై ధర్మ పథాన్ని నిర్దేశిస్తూ, ఆశ్రయించిన వారికి కల్పవృక్షములై కామితార్థములను ప్రసాదిస్తూ ఉన్నాయి. చరిత్ర కందనంత ప్రాచీన కాలములోనే వేదముల పరమార్థాన్ని అరచేతిలో వెన్నముద్ద రీతిగా అందించటానికి అవతరించిన ఈ మహేతిహాసములు ప్రపంచ వాఙ్మయ చరిత్రలోనే 'నభూతో నభవిష్యతి'. ఎన్నో భాషలలోనికి అనువాదాలు, వ్యాఖ్యానాలతో మహోన్నతంగా అలరారుతున్నాయి. యుగాలు గతించినా, తరాలు మారినా ఎప్పటికీ మారని శాశ్వత సత్యములను, సర్వ కాలీన సర్వ జనీన ధర్మములను బోధిస్తూ నేటికీ నిత్య నూతనంగా విరాజిల్లుతూనే ఉన్నాయి.

శ్రీమద్భాగవతం సంస్కృతంలో మహర్షి బాదరాయణుడు రచించిన అష్టాదశ పురాణములో ఒకటిగా ప్రసిద్ధి పొందింది. భారతకథానంతరము జరిగిన పరిణామాలతో ప్రారంభమై శ్రీకృష్ణ భగవానుని దివ్య లీలా విలాసముల వర్ణనములతో భక్త జనులకు ఉపాధేయముగా ఎన్నో పుణ్య చరిత్రలకు ఆలవాలమైనది భాగవతము. ఒకప్పటి ఆర్యావర్తములో వాస్తవముగా సంభవించిన సంఘటనలనే వ్యాసుడు పురాణ రూపములో ప్రవచించాడు. దానినే శ్రీ శుక మహర్షి పరీక్షిత్తునకు వినిపించాడు. ఆ సంస్కృత భాగవతమును క్రీ.శ. 15 వ శతాబ్దికి చెందిన కవి, సహజపండితుడు అయిన పోతన ఆంధ్రీకరించాడు. పోతన భాగవతంలోని స్త్రీల పరిస్థితులు, వ్యక్తిత్వం ఎటువంటివో అంచనా వేయటమే ఈ వ్యాసం యొక్క ఉద్దేశ్యం.

భాగవతములోని స్త్రీలు - వారు పాత్రలు కారు. వ్యక్తులు. కవి యొక్క ఊహాలోకము నుండి, లేఖిని ద్వారా జాలువారిన కల్పనాజనితమూర్తులు కారు. ఒకప్పుడు ఈ నేలపై సజీవముగా నడయాడిన మూర్తులు. కాబట్టి వారి యొక్క ప్రవర్తనలు, మాటలు వారి నిజమైన వ్యక్తిత్వాన్ని మనకు వాస్తవముగా అందిస్తాయి. కాబట్టి పోతన భాగవతములోని స్త్రీ అంటే ఈ భారతావనిలో ఒకప్పుడు నడయాడిన స్త్రీ అని అర్థము చేసుకోవచ్చు. అయితే, మహా భారత కాలమును, ఆధునిక కాలములను పోల్చి చూస్తే సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులలో పూర్తి భిన్నమైన మార్పులు వచ్చాయి. అయినా వ్యక్తుల ప్రవర్తనలను బట్టి, ఆ కాలము నాటి నేపథ్యాన్ని ఆధారంగా చేసుకొని, ఏ కాలములోనైనా వారి యొక్క సహజ స్వభావములను విశ్లేషించవచ్చు.

ఉదాహరణకు భాగవతంలో ద్రౌపదిని తీసుకుందాం. ద్రౌపది ఉన్నతమైన వ్యక్తిత్వంతో స్త్రీ జాతికే వన్నె తెచ్చే గుణ సంపదలతో అసమాన ధీరగా, వివేకవంతురాలిగా కనిపిస్తుంది. అశ్వత్థామ తన కుమారుల తలలు నరికి చంపాడని విని ద్రౌపది శోకార్తయై నేలకూలిపోయింది. ఇందుకు ప్రతీకారంగా అర్జునుడు అశ్వత్థామను త్రాళ్ళతో కట్టి పశువు వలె ఈడ్చుకొని వచ్చి ద్రౌపది ముందు పడవేసి చంపటానికి సిద్ధపడుతుండగా ద్రౌపది ఆపింది. ఆ సమయంలో ద్రౌపది చూపించిన కరుణ, పాటించిన సంయమనం అనితర సాధ్యం. ఐదుగురు కొడుకులను

పోగొట్టుకున్న దు:ఖంతో కూడిన ఆగ్రహావేశాలను అశ్వత్థామపై చూపించలేదు. పైగా మెల్లగా మృదువుగా అతనితో సంభాషించింది. "భూసురుడవు, బుద్ధి దయా భాసురుడవు... శిశుమారణ మాసుర కృత్యము ధర్మమగునే తండ్రీ!" అని సూటిగా ప్రశ్నించింది.

"ఉద్రేకంబున రారు శస్త్ర ధరులై, యుద్ధావనిన్ లేరు, కిం
చిద్ద్రోహము నీకుఁ జేయరు, బలోత్సేకంబుతోఁ జీకటిన్
భద్రాకారులఁ బిన్న పాపల రణప్రౌఢ క్రియా హీనులన్
నిద్రాసక్తుల సంహరింప నకటా! నీ చేతులెట్లాడెనో?"
- శ్రీమహా భాగవతము, 1-162

అని నిద్రపోతున్న వారిని, పిల్లలను చంపటానికి నీకు చేతులెట్లు వచ్చాయి? అని మృదు తీవ్ర స్వరముతో అడిగింది. ఇలా అడగటానికి ఎంతో గుండె దిటవు ఉండాలి. భీముడు అశ్వత్థామను చంపుతానన్నప్పుడు ద్రౌపది అశ్వత్థామ తల్లియైన కృపిని తలచుకొంది. "ద్రోణునితోపాటు సహగమనం చేయకుండా పుత్ర ప్రేమతో ఇంటిలోనే ఉండిపోయిన ద్రోణపత్ని కృపి నేడు పుత్రశోకంతో ఎంత ద:ఖిస్తుందో కదా!" అని మాతృప్రేమ అంటే ఏమిటో తెలియజెప్పింది. తన వలె పిల్లలను పోగొట్టుకొని మరొక తల్లి తనలాగా బాధ పడకూడదని భావించిన 'సుస్వభావ' ద్రౌపది. అయితే స్త్రీ సహజమైన మాతృ స్వభావాన్నే ద్రౌపది ప్రదర్శించింది. ఇందులో విశేషమేమీ లేదు అని కూడా అనుకోవచ్చు కదా. ఇక్కడ చెప్పుకోదగిన మరో విశేషం ఉంది. అదేమిటంటే నిజానికి అశ్వత్థామ చిన్న పిల్లలను చంపేటంత క్రూరుడు కాడు. భారత కథ మొత్తాన్ని సరిగ్గా పరిశీలిస్తే ఈ విషయం బోధ పడుతుంది. అశ్వత్థామ అప్పుడు చేసిన క్రూర చర్య అతని సహజ స్వభావము కాదు. యుద్ధములో తొడలు విరిగి పడి దీనావస్థలో అవసాన దశలో ఉన్న దుర్యోధనుని చూసిన ద:ఖోద్రేకములో అతడు చేసిన పని అది. అది కూడా పాండవులను చంపటమే అతని లక్ష్యం కానీ ఉపపాండవులను చంపటం కాదు. చీకటిలో తెలియక పాండవులు అనుకొని వారి కుమారులను చంపాడు. అశ్వత్థామ కూడా తాను చేసిన నిందార్హమైన పనికి క్రుంగిపోతున్నాడు. "ఇట్లర్జునుండు దెచ్చి చూపిన బాలవధ జనిత లజ్జా పరాఙ్ముఖుండైన కృపి కొడుకు"ను చూచి ద్రౌపది అతనికి నమస్కరించి ద్రౌపది అతనితో మాట్లాడింది అని పోతన వర్ణించాడు. ఈ పరిస్థితులను అక్కడ ఉన్న మహామహులెవరూ గుర్తించలేదు. ఒకవేళ గుర్తించినా, దానిని అంగీకరించే స్థితిలో లేరు. కానీ ఒక్క ద్రౌపది మాత్రమే వివేకంతో ఆలోచించింది. వ్యక్తుల సాధారణా సాధారణ ప్రవర్తనలను, వ్యక్తిత్వాలను, న్యాయాన్యాయాలను, ఒక నిర్ణయాన్ని తీసుకొని అమలు పరచిన తర్వాత జరిగే పరిణామాలను ఆవేశ పూరితము కాని స్థిరబుద్ధితో ఆలోచించగలిగిన ప్రజ్ఞావంతురాలు ద్రౌపది.

కుంతీదేవి శ్రీకృష్ణుని పరమాత్మునిగా తెలుసుకున్న గొప్ప జ్ఞానిగా కనబడుతుంది. అశ్వత్థామ ప్రయోగించిన బ్రహ్మశిరమనే అస్త్రము బారి నుండి ఉత్తరా గర్భమును సంరక్షించిన శ్రీకృష్ణుని అనేక విధాలుగా స్తుతించింది.

"జవనిక మఱువున నాట్యంబు సలుపు నటుని చందంబున మాయా యవనికాంతరాళంబున నిలువంబడి నీ మహిమచేఁ

బరమహంసలు వివృత రాగద్వేషులు నిర్మలాత్ములు నయిన మునులకు సదృశ్యమానుండవయి పరిచ్ఛిన్నుండవు గాని నీవు మూఢదృక్కులు గుటుంబపతులు నగు మాకు నెట్లు దర్శనీయుండ వయ్యెదు? శ్రీకృష్ణ! వాసుదేవ!" అని శ్రీకృష్ణుని పరమాత్మ తత్వాన్ని స్తుతించి ప్రార్థించింది.

భాగవతములో ఇంకా గాంధారి, సురుచి, సునీతి, సుకన్య, రేణుక మొదలగు స్త్రీమూర్తులు తమ ప్రత్యేకమైన వ్యక్తిత్వములతో ప్రసిద్ధి పొందారు. ద్రౌపది, కుంతి, దేవహూతి వంటి వివేకమతులే కాక దితి వంటి వివేక హీనులు కూడా ఉన్నారు. కశ్యపుని భార్యయైన దితి సంతాన వాంఛతో మదనాతురయై సాయం సంధ్యా సమయమని, నిషిద్ధ సమయమున సంగమము తగదని

కశ్యపుడు చెప్పినా వినిపించుకోకుండా అతనిని అంగీకరింపచేసి, హిరణ్యాక్ష హిరణ్యకశ్యపులనే లోకకంటకులకు తల్లియైన అపకీర్తిని కూడా మూటకట్టుకుంది. వివేక హీనులైన స్త్రీల వల్ల లోకానికి జరిగే అనర్థాలకు ఇది మంచి ఉదాహరణగా నిలుస్తుంది. దితికి పూర్తి భిన్నమైన చరిత్ర దేవహూతిది. కర్దముడనే మహా తపస్వికి భార్యయై, నారాయణాంశయైన కపిలాచార్యుని కుమారునిగా పొంది ఆయన వల్ల వివిధ వేదాంత విషయాలను, తత్త్వ జ్ఞానమును పొంది ధన్యురాలైంది దేవహూతి. దితి కేవలము సంతానమును కోరుకొనగా దేవహూతి మాత్రము "తత్త్వ సంహిత నాకు దవిలి తెలుపు సుతుని కృప సేసి నను గావు సుజన వినుత!" అని వివేకముతో సత్సంతానమును కోరుకొని, పొంది తరించింది.

భాగవతంలోని సప్తమ స్కంధములోని ప్రహ్లాద చరిత్రలో ధర్మరాజు యొక్క కోరికపై నారదుడు స్త్రీ ధర్మములను వివరిస్తాడు.

"నిలయము పాటించి నిర్మల దేహయై శృంగార మే ప్రొద్దుఁ జేయవలయు
సత్యప్రియాలాప చతురయై ప్రాణేశు చిత్తంబు ప్రేమ రంజింపవలయు
దాక్షిణ్య సంతోష ధర్మ మేధాదుల దైవతమని ప్రియుఁ దలపవలయు
నాథుఁడే పద్ధతి నడచు నా పద్ధతి నడచి సద్బంధుల నడపవలయు
మార్దవమునఁ బతికి మజ్జన భోజన శయన పాన రతులు జరపవలయు
విభుఁడు పతితుఁడైన వెలఁది పాతివ్రత్య మహిమఁ బుణ్యుఁ జేసి మనుపవలయు"

- శ్రీమహా భాగవతము, 7 - 416

ఇక్కడ చెప్పిన స్త్రీ ధర్మములు కొన్ని విడ్డూరముగా కనిపిస్తాయి. నాథుడే పద్ధతి నడిస్తే ఆ పద్ధతిలోనే స్త్రీ నడవాలి. నిరంతరం భర్తను కనిపెట్టుకుని ఉండి పొద్దు తిరుగుడు పువ్వులాగా భర్తకు అనుగుణంగా తన చర్యలను తీర్చుకుంటూ ఉండాలి. ఇంకా విపరీతమే మంటే 'భర్త పతితుడైతే భార్య తన పాతివ్రత్య మహిమతో అతనిని మంచి మార్గములో పెట్టి రక్షించాలనటం. అయితే భాగవతంలో ఇటువంటివి బోధనల రూపంలోనే ఉన్నాయి గానీ, వీటికి ఉదాహరణలుగా నిలిచి తమ జీవితములను 'ధన్యము చేసుకొన్న' మహిళామణులెవరూ కన్పించరని చెప్పవచ్చు. ఇంకా భాగవతములో చెప్పిన స్త్రీ ధర్మాలు ఇన్నీ అన్నీ కావు.

"తరుణి తన ప్రాణ వల్లభు, హరి భావముగా భజించి యతఁడును దానున్
సిరి కైవడి వర్తించును హరి లోకము నందు సంతతానందమునన్"

- శ్రీమహా భాగవతము, 7 - 417

స్త్రీ తన పతిని విష్ణునిగా భావించి సేవించాలి. అలా చేస్తే అనంతర కాలంలో వైకుంఠంలో వారు లక్ష్మీ నారాయణులై నిరంతరానందముతో వెలుగొందుతారు.

"ఉపవాసంబులు వ్రతములు, దపములు వేయేల? భర్త దైవత మని ని
ష్కల్మషతఁ గొల్చిన సాధ్వికి నృపవర! దుర్లభము లేదు నిఖిల జగములన్"

- శ్రీమహా భాగవతము, 7- 418

ఈ ధర్మములు శాశ్వత ధర్మములు కాలేకపోయాయి. కాల పరీక్షకు నిలబడలేక కాలప్రవాహంలో కొట్టుకొని పోయాయని చెప్పవచ్చు. ఇందుకు ఆధునిక కాలంలో ఏర్పడిన అవగాహన, చైతన్యములు కారణములు. ఇందులో స్త్రీల కంటె పురుషుల పాత్రయే అధికం. ఏ పురుషులైతే స్త్రీలను అణచివేసి వారి దీనస్థితికి కారణమయ్యారో, ఆ పురుషులే వారిలో చైతన్యాన్ని తీసుకొని రావటానికి, వారిని ఉన్నత స్థితిలో నిలపటానికి ప్రథమ కారణమవటం ఒక వింత.

పూర్వ కాలములో స్త్రీలు ఎదుర్కొన్న భయంకర పరిస్థితులు ప్రస్తుత కాలములో లేకపోయినా, నేటికీ మహిళల పట్ల వివక్ష కొంత కొనసాగుతోందన్నది కాదనలేని

సత్యం. భగవంతుని సృష్టిలో అపూర్వమైనది మానవజాతి. అందులో స్త్రీ పురుషులిరువురూ సమానులే. సమానంగానే భూమి మీద జన్మించారు, అయినా ఎందుకో నేటికీ పురుషులు స్త్రీలను తమ కంటె తక్కువ వారని అనుకుంటారు. స్త్రీలను తమ పని వారని అనుకుంటారు, వారి చేత పనులు చేయించుకోవటం తమ హక్కుగా భావిస్తారు. కుల, మత, వర్గ, జాతి పరమైన అహంకారాల వంటిదే ఈ పురుషాహంకార స్వభావమని భావించవచ్చు. తెలివితేటలలో, ఆలోచనలలో ఇద్దరూ సమానులే అయినా మగవారు మాత్రం దానిని అంగీకరించరు. తమ కంటె హోదాలో, అధికార పదవిలో ఎక్కువ స్థాయిలో ఆడవారు ఉండటాన్ని చాలామంది మగవాళ్ళు సహించ లేరు. ''స్త్రీ బుద్ధి: ప్రళయంకరీ'' అని ఒక దిక్కుమాలిన స్టేట్‌మెంట్ ఇచ్చి పారేసి, ఆడవాళ్ళ వలన పురాణాలలో, చరిత్రలో జరిగిన అనర్థాలను పదుల సంఖ్యలో చెప్పే మగవారు అవి కాకుండా మిగిలినవన్నీ పురుషుల బుద్ధి వల్లనే జరిగాయని మాత్రం అసలు ఒప్పుకోరు. స్త్రీలపై తమ ఆధిపత్యాన్ని నిరూపించటానికి భౌతికంగా దాడులు చేయటమే సరియైన మార్గమని చాలామంది మగవాళ్ళు నమ్ముతారు. కానీ స్త్రీలను పురుషులు తమ బానిసలుగా భావించకూడదు. అలాగని వారిని పైనుంచి క్రిందికి దిగి వచ్చిన దేవతామూర్తులనీ, స్త్రీలే సమస్త విశ్వానికీ సర్వస్వమనీ నిత్యమూ కీర్తిస్తూ ఉండవలసిన అగత్యము కూడా లేదు. మహిళలను మహిళలుగా, తమ సాటి వ్యక్తులుగా గుర్తించి వారి పనులను వారిని చేసుకోనిస్తే చాలు. అప్పుడు ఈ భువి స్వర్గమై విలసిల్లుతుంది.

మంగళం మహత్.

❀ ❀ ❀